ChimataMusic.com
Patha Patala Parnasala

# ఈ రాధ చివరికి ఏమైనా.. ఆ గాధ నీదేలే

చిత్రం: ఎదురీత (1977)

పాడినవారు: సుశీల

సంగీతం: సత్యం

గీత రచయిత:

---

పల్లవి:

ఈ రాధ చివరికి ఏమైనా.. ఆ గాధ నీదేలే

ఈ రాధ చివరికి ఏమైనా.. ఆ గాధ నీదేలే

కలలన్ని అలలైన యమునా నదిలో.. కలతల కన్నీరే

ఈ రాధ చివరికి ఏమైనా.. ఆ గాధ నీదేలే

ChimataMusic.com
Patha Patala Parnasala

చరణం 1:

బృందావనిలో.. బిగికౌగిలిలో.. అల్లికలేమాయే.. కలయికలేమాయే

రేపల్లియలో.. వేణువు ఎదలో.. గీతికలేమాయే

మధురాపురిలో.. నడిరాతిరిలో.. మాధవుడేమాయే

ఈ రాధ చివరికి ఏమైనా.. ఆ గాధ నీదేలే

చరణం 2:

మరుమల్లెలలో.. విరిజల్లులలో.. మల్లికలేమాయే.. మధురిమలేమాయే

ఆ కన్నులలో వెన్నెల దాచిన.. పున్నమలేమాయే

చేసిన బాసలు.. పూచిన ఆశలు.. రాలిన పూలాయే

ఈ రాధ చివరికి ఏమైనా.. ఆ గాధ నీదేలే